# NATIONAL FEDERATION OF TELECOM EMPLOYEES-BSNL

(Regd. No. 4906)

Recognised Representative Union - A.P. Circle, Vijayawada

Com. K.ANJAIAH, Circle Secretary, 9441441377





**సర్క్యులర్ - నెం-2**

డియర్ కామ్రేడ్స్

## నేషనల్ అసెట్స్ మానిటైజేషన్ పైపులైన్

ఆ పేరుతో జాతీయ సంపదను (ఆస్తులను) ప్రవేటు పరంచేయటానికి కేంద్ర ప్రభుత్వం 2021-22 బడ్జెట్ సమావేశాలలో ఈ అంశానికి ప్రముఖ ప్రాధాన్యత నిచ్చి ప్రవేశపెట్టనున్నది. నూతన పద్ధతులతో దేశంలోని మొత్తం ప్రభుత్వరంగ ఆస్తులను, సేవలను దేశంలోని మరియు అంతర్జాతీయ కార్పోరేట్ సంస్థలకు దారాదత్తం చేయటమే దీని ఉద్దేశంగా ఉంది. గతంలో మనకు తెలిసిన పైపులైన్లు-వాటర్ లైను, డ్రైనేజిలైను, గ్యాస్ లైను తదితరములు కాగా, ఈ పైపులైన్‌ను ఆ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను అమ్మి సొమ్ము చేసుకోవడమే ప్రభుత్వ ఉద్దేశంగా ఉన్నది. మానిటైజేషన్ అంటే ఆస్తులను అమ్మటం కాదు – లీజుకు ఇవ్వటం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకొని, మౌలిక సదుపాయాలను పునరుద్ధరించుకొని, ఆర్థిక వ్యవస్థలను కష్టాల నుండి కాపాడుకోవడమే అని కేంద్రం ఆర్థిక మంత్రి గారు సెలవిస్తున్నారు. కానీ ఈ విధానం వర్కింగ్ క్లాస్ మీద మరియు సాధారణ ప్రజలమీద తీవ్రప్రభావం చూపిస్తుందనటంలో సందేహం లేదు.

బి.ఎస్.ఎన్.ఎల్ ఆప్టికల్ కేబుల్‌ను 14,300 మొబైల్ సెల్ టవర్లను కూడా మానిటైజేషన్ లిస్టులో చేర్చి, 40వేల కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకోవాలని నిర్ణయం జరిగిపోయింది. దీనిని దేశవ్యాప్తంగా NFTE బ్యానరు క్రింద ఉద్యోగులు నిరసన ప్రదర్శనలతో వ్యతిరేకించటం జరిగింది. 75సం॥లుగా ప్రజలసొమ్ముతో ఏర్పాటు చేయబడిన ప్రభుత్వ రంగ సంస్థలైన **కోల్ ఇండియా, ఇన్‌ష్యూరెన్స్, బ్యాంకులు** వాటి ఆస్తులను అమ్మి, పెద్దమొత్తంలో ఆదాయాన్ని పొందాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రవేటీకరణ విధానం వలన ఉద్యోగ భద్రత లేక పోవటం, కొత్తగా ఉద్యోగాలు లేకపోవటంతో ప్రజల జీవనవిధానంపై తీవ్ర ప్రభావం వాటిల్లే పరిస్థితి ఏర్పడనుంది. ప్రవేటు, కార్పొరేట్ సంస్థలు తమ ఉత్పత్తులకు, సేవలకు, రేట్లుపెంచటం జరుగుతుంది. తద్వారా ప్రజలపై అధిక భారం పడుతుంది. అన్ని సంస్థలలోని ఉద్యోగ, కార్మికులు ఈ ప్రజా వ్యతిరేక మరియు కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా నిరసించటం జరుగుతుంది. దాదాపు 10 కేంద్ర కార్మిక సంఘాలు మరియు అనేక స్వతంత్ర యూనియన్లు ఒకటిగా కూడి నవంబరు 11వతేదిన ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద గుమికూడి తమ నిరసనను కేంద్ర ప్రభుత్వానికి తెలియ చేశాయి. 2021 – 22 బడ్జెట్ సమావేశాల సమయంలో దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు 2రోజులు కార్మిక సమ్మె చేయాలని తీర్మానించుకున్నాయి.

కేంద్ర ప్రభుత్వం నేరుగా ప్రవేటీకరణను ప్రకటిస్తే, వర్కింగ్ క్లాస్ మరియు కార్మికవర్గం వ్యతిరేకించే ప్రమాదం ఉందని, ఈ నూతన టెక్నిక్ ఉపయోగించి ప్రభుత్వ రంగ సంస్థలలో, కాంట్రాక్టీకరణ, అవుట్ సోర్సింగ్ విధానాలను ప్రవేశపెట్టటం ద్వారా ప్రవేటికరణకు పూనుకొన్నది. BSNL సంస్థలో కూడ అదే టెక్నిక్‌తో క్లష్టరు విధానం ప్రవేశపెట్టి సర్వీసులను, FTTH మరియు సేల్స్–మార్కెటింగ్‌లను ప్రవేటు వ్యక్తులకు ఇవ్వటం జరిగింది. ఇపుడు అప్రంటీస్ విధానంతో డిప్లొమో ఇంజనీర్లను, సేల్స్– మార్కెటింగ్‌లలో ఉపయోగించుకోవటానికి చూస్తుంది. BSNL లోని అన్ని సర్వీసులను ప్రవేటు వ్యక్తుల కిచ్చి, VRS తరువాత సంస్థలో మిగిలిన ఉద్యోగులను ISO-LATE చేయటం జరుగుతుంది. రాబోయే రోజులలో ప్రమోషన్లు కూడ కనుమరుగయ్యే పరిస్థితులు కనపడుతున్నాయి.

ఈ పరిస్థితులన్నింటిని దేశంలోని వర్కింగ్ క్లాస్‌మొత్తం, వీరోచిత పోరాటం చేసి విజయం సాధించిన రైతుసంఘాల స్ఫూర్తితో ఐక్యపోరాటాల ద్వారా కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ పోరాటం చేయాల్సి ఉంది. కాని రైతుల మాదిరిగా దీర్ఘకాలం ఉద్యోగ వర్గాలు ధర్నాలలో కూర్చోలేవు. అయినా ప్రజాస్వామ్య పద్ధతిలో ఐక్యతతో నిరసన ప్రదర్శనలు ద్వారా వ్యతిరేకతను తెలియచేయాల్సిన అవవసరం ఉంది. ఐక్యపోరాటాలే BSNL సంస్థను, అందులోని ఉద్యోగుల భవిష్యత్తును పరిరక్షించగలవు. అందుకు NFTE ముందు వరుసలో ఉంటుందనటంలో సందేహం లేదు

**వర్కర్స్ యూనిటీ – జిందాబాద్**

# నూతన సంవత్సర శుభాకాంక్షలతో

**విజయవాడ** | **కె.అంజయ్య**
**తేది:– 28-12-2021** | **సర్కిల్ కార్యదర్శి**